పెన్ పవర్
ప్రకాశం
బాపట్ల । నెల్లూరు

# కౌలు దారులకు పంట మీద మాత్రం హక్కు

### భూమి మీద ఎటువంటి హక్కు ఉండదు -తహాశీల్దార్ జి.సిద్ధార్థ



**గిద్దలూరు పెన్ పవర్ జులై 11**

గిద్దలూరు మండలంలోని తహసీల్దార్ కార్యాలయం లో "కౌలు కార్డులు( సిసి ఆర్ సి కార్డులు ) జారిచేయుట" పై తహసీల్దార్' మండల వ్యవసాయ అదికారి ఆధ్వర్యంలో రెవిన్యూ ' వ్యవసాయ సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేసి విధి విధానలను తెలిపారు. తహసీల్దార్, గిద్దలూరు జి. సిద్దార్థ మాట్లాడుతూ సీసీఆర్ సి చట్టం ప్రకారం మండలం లోని ప్రతి ఒక్క కౌలు రైతుకి తప్పనిసరిగా కౌలు కార్డులు ఇవ్వాలని సూచించారు. గిద్దలూరు మండలానికి 1461సీసీఆర్సీ కార్డులు ఇవ్వా

తరువాయి 4లో..

లని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారిచేశారని తెలిపారు. దీనికి సంబందించి గ్రామాలలో గ్రామ సభలు ఏర్పాటు చేసి కౌలు కార్డులు ఇవ్వాలని సూచించారు. సీసీఆర్సీకార్డు కాలపరిమితి 11 నెలలు మాత్రమే అని, దాని వలన భూ యజమానుల కి ఎటువంటి ఇబ్బంది ఉండదన్నారు, కౌలు దారులకు పంట మీద మాత్రం హక్కు ఉంటుంది కానీ భూమి మీద ఎటువంటి హక్కు ఉండదు





# అర్హులైన కౌలు రైతులందరికీ సిసిఆర్సి కార్డులు అందజేయాలి

### కౌలు రైతులకు అవగాహన కల్పించాలి

- కౌలు రైతు చట్టంపై భూమి యజమానులకు,
- కౌలు రైతులకు కేవలం పంట సాగు, దిగుబడి పై మాత్రమే హక్కు ఉంటుంది
- భూమిపై భూమి యజమానికి సర్వహక్కులు ఉంటాయి.
- 11 నెలలపాటు కౌలుహక్కు కార్డు కాల పరిమితి
- సబ్సిడీపై విత్తనాలు ,బ్యాంకు రుణాలు, ఇన్పుట్ సబ్సిడీ,
- పంట నమోదుకు సిసిఆర్సి కార్డు అవసరం
- భూమి యజమాని నుంచి కౌలు రైతు అగ్రిమెంటు తప్పనిసరిగా పొందాలి
- చిన్న కారు రైతులు తమ పొలాలను కౌలుకు ఇవ్వరాదు
- ఈనెల 12 నుంచి ఆరు రోజులపాటు కౌలు రైతులను గుర్తించే కార్యక్రమాలు చేపట్టాలి

**కొమరోలు పెన్ పవర్ జూలై 11**

అర్హత ఉన్న కౌలు రైతులందరికీ సిసిఆర్సి కార్డులు మంజూరు చేయాలని కొమరోలు తాసిల్దార్ మల్లికార్జున నాయుడు తెలిపారు. కొమరోలు లోని తాసిల్దార్ కార్యాలయంలో గురువారం కౌలు రైతులకు జారీ చేయనున్న సిసి ఆర్సి కార్డులపై వీఆర్వోలు,

తరువాయి 4లో..

### నెల రోజుల్లోనే అభివృద్ధి వైపు

# వడి వడిగా అడుగులు

### పలువురు మంత్రులను ఉన్నతాధికారుల ను కలుస్తున్న ఎమ్మెల్యే ముత్తు ముల

### మంత్రిని కలిసిన గిద్దలూరు ఎమ్మెల్యే

### ఏమంత్రిని కలిసినా ఏ అధికారిని కలిసిన గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధి నే అజండా సమస్యల ఏకరువు పెట్టి హామీలు పొందటమే లక్ష్యం



**గిద్దలూరు పెన్ పవర్ జులై 11**

గిద్దలూరు శాసన సభ్యులు గా ఎన్నిక అయి పదవి భాద్యతలు స్వీకరించిన ముతుముల ఆశోక్ రెడ్డి నెల రోజులు గడవక మునుపే గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి కాలికి బలపం కట్టుకుని నూతన మంత్రుల వద్దకు అధికారుల వద్ద కు నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల జాబితాను సంకలో పెట్టుకొని వారిని మర్యాదపూర్వకంగా కలుస్తూనే మరోప్రక్క నియోజకవర్గ సమస్యల జాబితాను ఆయా మంత్రిల అధికారుల ముందు పెట్టి సమస్యల పరిస్కారానికి హామీల పొందుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం వడి వడిగా అడుగులు

తరువాయి 4లో..

# రిమ్స్‌లో "కాసుల కోసం కుల వివక్ష" పాటిస్తున్న డాక్టర్లను సస్పెండ్ చేయాలి..

### రిమ్స్ సూపర్డెంట్ దుర్గా దేవికి ఫిర్యాదు చేసిన దళిత నాయకులు..

### విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని సూపర్డెంట్ హామీ..



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,11**

జిల్లా కేంద్రమైన ఒంగోలు గవర్నమెంట్ రిమ్స్ హాస్పిటల్ లో కాసుల కక్కుర్తి తో కుల వివక్ష పాటిస్తున్న డ్యూటీ డాక్టర్లును సస్పెండ్ చేయాలని రిమ్స్ సూపర్డెంట్ దుర్గా దేవికి దళిత నాయకులు నీలం నాగేంద్రరావు, సృజన్ మాదిగ,ధారా అంజయ్య తదితరులు ఫిర్యాదు చేశారు.గురువారం రిమ్స్ హాస్పటల్లో సూపర్డెన్ట్ కార్యాలయంలో సూపర్డెంట్ ను కలిసి క్యాజువాలిటీ లో డ్యూటీ డాక్టర్లు చేస్తున్న అక్రమాలను సాక్షాదారాలతో సహా సూపర్డెట్ కు వివరించారు. ఎస్సీ ఎస్టీ బాధితులు గాయపడి రిమ్స్ హాస్పిటల్ కు వస్తే వైద్యం చేయకుండానే వెనక్కు పంపిస్తున్నారని ప్రైవేటు ఆసుపత్రిలో చేరమని బెదిరిస్తున్నారని ఫిర్యాదు చేశారు. అలాగే కొంతమంది డాక్టర్లు ఎమ్మెల్సీ కేసుల్ని కూడా నాన్ ఎమ్మెల్సీ కేసులుగా రెఫర్ చేస్తున్నారన్నారు.మరి కొంతమంది డాక్టర్లు అడ్మిషన్ చేసుకొని పోలీస్ ద్వారా కానీ మధ్యవర్తుల ద్వారా కానీ రేటు మాట్లాడుకుని అర్ధరాత్రి కూడా బయటకి గెంటివేస్తున్నారన్నారు.మరి కొంతమంది డాక్టర్లు ఎస్సీ ఎస్టీ బాధితుల విషయంలో కొంతమంది డాక్టర్లు చికిత్స చేసిన ఔట్ పోస్టు పోలీసులకు రాతపూర్వకంగా ఇంటిమేషన్ ఇవ్వడం లేదన్నారు. డాక్టర్ ఇంటిమేషన్ లేనిదే తాము సంబంధిత పోలీస్ స్టేషన్లకు కేసు వివరాలు పంపలేమని రిమ్స్ అవుట్ పోస్ట్ పోలీస్

తరువాయి 4లో..

### సకాలంలో పనులు పూర్తి కావాల్సిందే

### అధికారులు, కాంట్రాక్టర్లకు ఎమ్మెల్యే ఇంటూరి సూచన

### కందుకూరులో 55లక్షల విలువైన పనులకు భూమిపూజ

# పనుల నాణ్యతలో రాజీలేదు

**కందుకూరు పెన్ పవర్, జూలై 11**

అభివృద్ధిలో భాగంగా చేపట్టే ప్రతిపనిలో కచ్చితంగా నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిందేనని, అందులో ఎలాంటి రాజీలేదని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. కందుకూరు మున్సిపాలిటీ ప్రత్యేక నిధులతో, పట్టణంలో 55 లక్షలతో చేపట్టబోతున్న పలు పనులకు గురువారం ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. 2వ వార్డు ఉర్దూస్కూల్ వద్ద 15.29 లక్షలతో సిసి రోడ్డు, 25వ వార్డు గాయత్రీ నగర్ లో 25.17లక్షలతో డ్రైనేజీ కాలువ, 32వ వార్డు శ్రీ గాయత్రి ఒలంపియాడ్ వెనుక 14.53 లక్షలతో చేపట్టబోయే సిసి రోడ్డు నిర్మాణాల పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ పనులు నాణ్యతగా చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలకు లోబడి పనులు

తరువాయి 4లో..



# వ్యాపార సంస్థలపై తూనికల కొలతల అధికారుల దాడులు

### 4 షాపులపై కేసు నమోదు -తూనికల కొలతల అధికారి రియాజ్ వెల్లడి

### అధికారుల రాకను పసిగట్టిన వ్యాపార సంస్థలు మూసివేత

**పెన్ పవర్ ,కంభం జులై 11**

కిరాణా వ్యాపార సంస్థలపై ఒక్కసారిగా దాడులు చేపట్టడంతో వ్యాపార సంస్థలు మూసివేశారు. కంభం పట్టణంలో గురువారం మార్కాపురానికి చెందిన తూనికల కొలతల అధికారులు దాడులు నిర్వహించి 4 వ్యాపార సంస్థలపై కేసులు నమోదు చేసినట్లు రియాజ్ తెలిపారు. వ్యాపార సంస్థలనే కాక పలు బేకరీలను కూడా పరిశీలించడం జరిగింది. ఏ తప్పు చేయకుంటే వ్యాపార సంస్థలు ఎందుకు మూసివేస్తారని అధికారులను ప్రశ్నించారు. మొక్కుబడిగా దాడులు నిర్వహిస్తే బాగుండదని అన్ని వ్యాపార సంస్థలను తనిఖీలు చేపట్టాలని కోరారు. స్థానికులు కొందరు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. చాలా మోసాలు జరుగుతున్నాయి మీరైనా గ్రహించి న్యాయం చేయండి తూకం తక్కువ పలు మోసాలకు పాల్పడుతున్న వ్యాపార సంస్థలను

తరువాయి 4లో..



మూడవ పేజీ తరువాయి

# అర్హులైన కౌలు రైతులందరికీ సిసిఆర్సి కార్డులు అందజేయాలి

అగ్రికల్చర్ అసిస్టెంట్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఆ సందర్భంగా తాసిల్దార్ మల్లికార్జున నాయుడు మాట్లాడుతూ అరత గల కౌలు రైతులందరికీ వచ్చే నెల 31వ తేదీలోగా సిసిఆర్సి కార్డులను పంపిణీ చేయవలసి ఉన్నదని ఆయన తెలిపారు .అందువల్ల వీఆర్వోలు ,అగ్రికల్చర్ అసిస్టెంట్లు సమన్వయంగా పనిచేసి కౌలు రైతులను గుర్తించాలన్నారు. కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులపై అవగాహన కల్పించేందుకు ఈ నెల 12వ తేదీ నుంచి గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించాలని ఆయన కోరారు .అంతేకాక కౌలు రైతులకు కేవలం పంట సాగు దిగుబడిపై మాత్రమే హక్కు ఉంటుందని, భూమిపై ఎలాంటి హక్కులు ఉండవని ,తాను సాగు చేస్తున్న భూమిని విక్రయించటం, ముటేషన్ చేయించుకోవడం ,భూమి యజమాని అనుమతి లేకుండా రుణాలకు దరఖాస్తు చేసుకోవడం తదితర వాటి పై ఎలాంటి హక్కులు ఉండవని ఆయన స్పష్టం చేశారు. అయితే ప్రభుత్వం ద్వారా భూమి యజమానులకు అందే అన్ని రకాల పథకాలు కౌలు రైతులకు కూడా వర్తిస్తాయని ఆయన వివరించారు. అలాగే భూమి యజమానులు కౌలు రైతులకు కౌలుకు ఇచ్చే సమయంలో తప్పనిసరిగా పది రూపాయల స్టాంపు పై అగ్రిమెంట్ రాసి ఇవ్వాలని, సదరు అగ్రిమెంటు కాలపరిమితి 11 నెలల పాటు ఉంటుందని ఆయన తెలిపారు. 2019లో అమల్లోకి వచ్చిన నూతన కౌలు హక్కు చట్టం ద్వారా భూమి యజమాని అనుమతి లేకుండా కౌలు రైతు సదరు భూమిపై క్రయవిక్రయాలు తదితర ఎలాంటి నిర్ణయాలు తీసుకోవడానికి వీలు లేదని, తాను సాగు చేసిన పంటపై మాత్రమే బ్యాంకు రుణాలను పొందవచ్చని, అందువల్ల భూమి యజమానులు ఎలాంటి అపోహలకు ,ఆందోళనకు గురి కాకుండా తమ భూమి ఇతరులకు కౌలుకు ఇవ్వవచ్చని ఆయన స్పష్టం చేశారు . గతంలో కొమరోలు మండలంలో 831 మంది కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు పంపిణీ చేశామని, అయితే ఈ ఏడాది గిద్దలూరు నియోజకవర్గానికి జిల్లా కలెక్టర్ 950 సి సి ఆర్ సి కార్డులు కేటాయించారని ఆయన చెప్పారు. గతంలో కార్డులు మంజూరు చేసిన కౌలు రైతులతోను, కొత్త కౌలు రైతులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి పూర్తి అవగాహన కల్పించాలన్నారు. భూమి యజమానించి భూమిని కౌలుకు తీసుకోదలచిన కౌలు రైతులు భూమి యజమాని ఆధార్ కార్డు పట్టాదారు పాస్ పుస్తకం తో పాటు కవులు రైతు ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ ఒక ఫోటో భూమి యజమానించి తీసుకున్న అగ్రిమెంటును వీఆర్వో లేదా అగ్రికల్చర్ అసిస్టెంట్ కు అందజేయాలని ఆయన చెప్పారు. ఆ మేరకు వారు పరిశీలించి కౌలు రైతుకు సిసిఆర్సి కార్డు మంజూరు చేస్తారని తాసిల్దార్ చెప్పారు. దూర ప్రాంతాలలో ఉండి తన భూములను కౌలుకు ఇచ్చేందుకు అంగీకారం తెలిపే భూమి యజమానులతో వీఆర్వోలు వీడియో కాల్ ద్వారా మాట్లాడి, భూమి యజమాని అంగీకారాన్ని రికార్డు చేసి, వారి అంగీకారంతో కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు మంజూరు చేయవచ్చని ఆయన వివరించారు. భూమి ఉన్న గ్రామంలోనే కౌలు రైతులకు భూమి యజమాని అంగీకారంతో సి సి ఆర్ సి కార్డులను మంజూరు చేయాలని ఆయన తెలిపారు. ఆ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని రాజశ్రీ డిప్యూటీ తాసిల్దార్ సలీం ,జూనియర్ అసిస్టెంట్లు దేవా నాయక్, రంగ నాయకులు, వీఆర్వోలు ,వ్యవసాయ శాఖ సహాయకులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కౌలు దారులకు పంట మీద మాత్రం హక్కు

అని తెలిపారు ' భూ యజమానులు కౌలు కి ఇవ్వడం లో ఎటువంటి అనుమానలు చెందవద్దని తెలిపారు.మండల వ్యవసాయ అధికారి, గిద్దలూరు విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కౌలు కార్డులు తీసుకున్న రైతులు స్వంత భూమి కల రైతులతో పాటు ప్రభుత్వం ద్వారా వచ్చు అన్ని రకాల పథకాలకి అర్హులు. ముఖ్యంగా పంట నమోదు, పంటల భీమా, పంట నష్ట పరిహారం, కౌలు రుణాలు, ధాన్యం అమ్మకాలు, విత్తనాలు కొనుగోలు మొదలైనవి అన్ని పొందవచ్చునని తెలిపారు.కౌలు కి పొలాలు చేసుకొనే రైతులు భూ యజమాని ఆధార్ కార్డు, పట్టాదారు పాసుబుక్, కౌలు అగ్రిమెంట్, కౌలు దారు ఆధార్ కార్డు, ఫోటో, ఫోన్ నెంబర్ తీసుకొని గ్రామ రెవిన్యూ అధికారి లేదా గ్రామ వ్యవసాయ సిబ్బంది ని కలిసి కౌలు కార్డు పొందవచ్చున్నారు . ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్,వ్యవసాయ విస్తరణ అధికారి,గ్రామ రెవిన్యూ అధికారులు,గ్రామ వ్యవసాయ, ఉద్యాన పట్టు పరిశ్రమ సహాయకులు పాల్గొన్నారు.

# నెల రోజుల్లోనే అభివృద్ధి వైపు వడి వడిగా అడుగులు



వేస్తున్నారు గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో కూడా ఆశోక్ రెడ్డి ఇట్లాగే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇతర శాఖల మంత్రుల ను అధికారులను కలసి కోట్ల మేర నిధులు సాధించి నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేసి సఫలీకృతులయ్యారు వాడ వాడల సి సి రోడ్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలు ఇలాయెన్నో అభివృద్ధి సాధించారు ప్రధానంగా నీటి ఎద్దడిని అధిగమించేందుకు కోట్ల రూపాయలు ప్రభుత్వం నుండి సాధించి సమస్యను అధిగమించి అపర భగీరథుడు గా పేరొందారు ప్రస్తుతం కూడా ఎన్నికల్లో విజయం పొందిన నాటి నుండి స్థానిక అధికారుల నుండి సమస్యల పై నివేదికలు తెప్పించుకుని వాటిని సంకలో పెట్టుకొని సంబంధించిన మంత్రుల 'అధికారుల వద్దకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను వారి ముందునుంచి పరిస్కారం హామీలు పొందుతున్నారు నియోజకవర్గ అభిరుదే ఆయన లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు గత రెండురోజులుగా అమరావతి లో తిష్టవేసి పలువురు మంత్రులను కలుస్తున్నారు ఇందు లో భాగంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గురువారం ఏపీ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్రను అమరావతిలోని మినిస్టర్స్ క్యాంపు కార్యాలయంలో మంత్రి కొల్లు రవీంద్రను ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి వివిధ అంశాలపై చర్చించారు. గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి తమ సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కి హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా రోడ్లు భవనాల శాఖ మంత్రి బి సి జనార్దన్ రెడ్డితో కూడా భేటీ అయ్యారు ఆయనతో రోడ్ల విస్తరణ అంతర్గత రోడ్ల విషయంపై సుదీర్ఘంగా చర్చించారు.

# రిమ్స్‌లో "కాసుల కోసం కుల వివక్ష" పాటిస్తున్న డాక్టర్లను సస్పెండ్ చేయాలి..

అధికారులు చెప్తున్నారన్నారు.బాధితులును మీరే వెళ్లి మీ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకోండి అని కొంతమంది డాక్టర్లు హాస్పటల్ నుంచి పంపించి వేస్తున్నారన్నారు. దీనికి ఉదాహరణగా బల్లికురవ మండలం సూరేపల్లి లో జరిగిన గోగులమూడి నాగేంద్రం అనే ఎస్సీ ఎస్టీ కేసులో డాక్టర్ అహమద్ భాష వ్యవహరించిన నిరంకుశ కక్కుర్తి విధానాన్ని సూపరిండెంట్ కు వివరించారు.అలాగే క్యాజువాలిటీలో డ్యూటీలో ఉన్న డాక్టర్లు "ఎప్రాన్"ధరించటం లేదని మెడలో శతస్కోపు కూడా లేకుండా సివిల్ డ్రెస్ లో కొంతమంది ఉంటున్నారని,డ్యూటీ డాక్టర్లు కొంతమంది క్యాజువాలిటీలో కాకుండా రూమ్స్ లో రెస్ట్ తీసుకుంటున్నారన్నారు.రెండు నెలల క్రితం ఒంగోలులో మక్కెన వరకుమార్ అను ఆటో డ్రైవర్ను దండే సూర్య అను అంబులెన్స్ డ్రైవర్ మరియు రంగా కొంతమంది ఒంగోలు మంగమూరి రోడ్డులో దాడి చేస్తే రిమ్స్ హాస్పటల్లో అడ్మిట్ అయిన మక్కెన వర కుమారుని డ్యూటీ డాక్టర్ నాని ఎమ్మెల్సీగా నిర్ధారించారన్నారు.వర కుమార్ పై దాడి చేసిన నిందితులతో కుమ్మక్కై నిర్దాక్షిణ్యంగా ఏకువజామున మూడు గంటలకు హాస్పటల్ నుండి బలవంతంగా పంపించారన్నారు.నిన్ను అడ్మిట్ చేసుకుంటే మా ఉద్యోగాలు పోతాయి అని బెదిరించారన్నారు.మరలా 14వ తేదీ వరకుమార్ 108 కి ఫోన్ చేసి మరలా గాయాలతో నొప్పులతో బాధపడుతూ రిమ్స్ హాస్పటల్లో చేరారు.14 నుండి 20 తేదీ వరకు వరకుమార్ అదే హాస్పిటల్ లో ఎంఆర్ఐ స్కానింగ్ లు ఎక్రేలు తీయించినారు. గాయాలు ఏమీ లేకపోతే ఎక్రేలు, ఎమ్మారై స్కానింగ్ లు మరల వారం రోజులపాటు అడ్మిషన్ వరకుమార్ కు మరో గవర్నమెంట్ డాక్టర్ ఎందుకు చేశారో చెప్పాలనీ సూపర్నెంట్ ను దళిత నాయకులు డిమాండ్ చేశారు.ఈ కేసుకు సంబంధించిన ఓపి చీటిలు మెడికల్ రిపోర్టులు స్కానింగ్ కాపీలు సూపర్నెంట్ కు అందించారు.పరిశీలించిన సూపర్నెంట్ దుర్గాదేవి డ్యూటీ డాక్టర్ల అందరితో సమావేశం ఏర్పాటు చేస్తామని క్యాజువాలిటీకి వచ్చే ఎస్సీ,ఎస్టీ బాధితులను అడ్మిట్ చేసుకోకుండా ఎమ్మెల్సీ కేసును అవుట్ పోస్ట్ కు పంపించని డ్యూటీ డాక్టర్లపై చర్యలు తీసుకుంటామని దళిత నాయకులకు సూపర్నెంట్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులతో పాటు కాకుమాను రవి మరియు బాధితుడు వరకుమార్ తదితరులు ఉన్నారు.

# వ్యాపార సంస్థలపై తూనికల కొలతల అధికారుల దాడులు



వదిలిపెట్టొద్దని హితవు పలికారు. అన్ని వ్యాపార సంస్థలను పరిశీలించేందుకు వచ్చామని అందరు మూసివేసానని వారు పేర్కొన్నారు. ఈ దాడులు ఒక్క రోజుతో పోవని తిరిగి మరల దాడులు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. స్థానికులు కొందరు వ్యాపారులు అధికారుల వెంట రావడంతో కొందరు వ్యాపార సంస్థల వారు ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. వస్తే స్వయంగా చూడండి స్థానిక వ్యాపారుల వత్తాసు పనికిరాదని పలువురు తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో తూనికల కొలతల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలను ఆదుకోవడంలో తృప్తిని మించింది ఏమీ లేదు...!

## రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శుల ప్రమాణస్వీకారంలో పాల్గొన్న ప్రత్తిపాటి







**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జులై 11**

ఎంత సంపాదించినా ప్రజాసేవతో ప్రజలను ఆదుకోవడంలో ఉన్న తృప్తిని మించింది ఏమీ లేదన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు. మిగిలిన వారితో పోల్చుకుంటే ఇతరులకు సాయం చేసే వారిలో ఉండే ఆనందమే వేరన్నారు. గురువారం రోటరీ క్లబ్ ఆఫ్ పండరీపురం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం చిలకలూరిపేటలోని గ్రాండ్ వెంకటేశ్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు. 2024-25 సంవత్సరానికి గాను రోటరీ క్లబ్ అధ్యక్షునిగా శరత్‌కుమార్ శాస్త్రి, కార్యదర్శిగా కొల్లా వెంకటసుబ్బారావు, కోశాధికారిగా జంపని శ్రీనివాసరావు పదవీ ప్రమాణాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యుడిగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రత్తిపాటి పుల్లారావు వారికి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ సమాజంలో మనల్ని ప్రత్యేకంగా నిలబెట్టేవి సేవా కార్యక్రమాలే అన్నారు. రాజకీయంగా కావచ్చు, రోటరీ క్లబ్ ద్వారా కావచ్చు, లయన్స్ క్లబ్ ద్వారా కావచ్చు ఆర్థికంగా స్థిరపడిన వారు.. ఆర్థికంగా వెనుకబడిన సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. రోటరీ క్లబ్ తరఫున చిలకలూరిపేటలో కూడా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని.. వారందరిని అభినందిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద కుటుంబాల నుంచి, వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చేటువంటి పేదలకు ఎంత చేసినా కూడా తక్కువేనని అన్నారు. ఆర్థికంగా స్థిరపడిన వారితో పాటు ఆర్థికంగా ఎదుగుతున్న వారంతా నిండు మనసుతో ముందుకొచ్చి చేయూత ఇస్తే అంతకు మించిన ఆత్మ సంతృప్తి మరొకటి లేదన్నారు. దాతల సహకారంతో పేదలు, విద్యార్థులకు ఉపయోగపడేలా రోటరీ క్లబ్ తరఫున మరిన్ని మంచి కార్యక్రమాలు చేయాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. అలానే రాష్ట్రంలో అరాచక పాలకుడుని సాగనంపిన ప్రజల తీర్పుతో ఒక మంచి ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ఇన్నేళ్ల ప్రజాస్వామ్య భారతంలో ఇలాంటి తీర్పును ఎప్పుడూ ఇవ్వలేదన్నారు. చేతగాని సీఎం వస్తే ఏ విధమైన తీర్పును ఇచ్చారో ప్రజల తీర్పును బట్టి అర్థమవుతుందన్నారు. చిలకలూరిపేట సహా రాష్ట్రంలో అనేక నియోజకవర్గాల్లో ఇంత మెజార్టీలు ఎప్పుడూ చూడలేదన్నారు. గత పాలకుల వైఫల్యం, అరాచకాలు, తప్పిదాలు, స్వేచ్ఛను హరిస్తే ఎలాంటి తీర్పు ఇస్తారో ఇటీవలి ఎన్నికలే నిదర్శన మన్నారు ప్రత్తిపాటి. రాష్ట్రానికి డబ్బులు లేకపోయినా మంచి పరిపాలన దక్షుడు వచ్చారన్నారు. అప్పులపాలైన రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కష్టపడుతున్నారని కొనియాడారు ప్రత్తిపాటి పుల్లారావు.

# పనుల నాణ్యతలో రాజీలేదు



చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. కందుకూరు మున్సిపాలిటీ పరిధిలో ఇకనుంచి అభివృద్ధి పనులు వేగంగా జరుగుతూనే ఉంటాయని, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణతో మాట్లాడి మరిన్ని నిధులు తీసుకొస్తానని నాగేశ్వరరావు తెలిపారు. అంతకుముందు ఆయా వార్డుల్లో స్థానిక నేతలు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ఆయా ప్రాంతాల్లో డ్రైనేజీ కాలువలను పరిశీలించిన ఎమ్మెల్యే, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.వి.కృష్ణారెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పిడికిటి వెంకటేశ్వర్లు ఉప్పుటూరి శ్రీనివాసరావు కాంట్రాక్టర్లు దారం మాల్యాద్రి, పొడపాటి నాగేశ్వరరావు, చిలకపాటి మధుబాబు, రావూరి రామకోటయ్య, చుండూరి శ్రీను, ముచ్చు శ్రీను, ముచ్చు వేణు, షేక్ మున్న, దారం కృష్ణమ నాయుడు, ఉప్పుటూరి సుబ్బారావు, అత్తోటి మధుబాబు, ముప్పాల్ల శ్రీనివాసరావు,పార్టీ సీనియర్ నాయకులు, వార్డు అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, మున్సిపాలిటీ అధికారులు పాల్గొన్నారు.










# మధ్య తరగతి ప్రజల సంక్షేమం దృష్ట్యా నిత్యవసర సరుకుల







**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల జులై 11:**

ధరలను రాష్ట్ర ప్రభుత్వం తగ్గించిందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. నిత్యవసర సరుకుల ధరల పెరుగుదలతో ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రత్యేక కౌంటర్ ను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కలిసి గురువారం ప్రారంభించారు. బాపట్ల రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్ వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక కౌంటర్ ను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం స్థానిక కూరగాయల మార్కెట్ సమీపంలోని రైతు బజార్ ను జిల్లా కలెక్టర్ వెంకట మురళి, శాసనసభ్యులు నరేంద్ర వర్మ కలిసి పరిశీలించారు. వినియోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. తక్కువ ధరలకే నాణ్యమైన బియ్యం, కందిపప్పు విక్రయిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. మధ్యతరగతి ప్రజల ఇబ్బందులను గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రస్థాయిలో మిల్లర్లు ట్రేడర్స్ ను పిలిచి సమావేశమయ్యారని చెప్పారు. నాణ్యమైన కిలో బియ్యం ధర రూ. 49లకు, కిలో కందిపప్పు ధర రూ. 160 ల చొప్పున విక్రయించాలని సీఎం ఆదేశించడంతో మిల్లర్లు, ట్రేడర్స్ అంగీకరించారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయాన్ని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తక్షణమే అమలులోకి తెచ్చారన్నారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాలలో ఆరు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. నాణ్యమైన బియ్యం ధర బయట మార్కెట్లో రూ. 60లు ఉండగా కేవలం రూ. 49 లకు మాత్రమే విక్రయిస్తున్నామని చెప్పారు. అలాగే నాణ్యమైన కందిపప్పు కిలో ధర బయట మార్కెట్లో రూ. 180 ఉండగా, ఇక్కడ మాత్రం రూ. 160లకు అందజేస్తున్నామని తెలిపారు. ఆధార్ కార్డ్ చూపి ఎవరైనా ఇక్కడకు వచ్చి కొనుగోలు చేసుకోవచ్చన్నారు. మార్కెట్లో ధరలు స్థిరీకరణ అయ్యేవరకు ప్రత్యేక కౌంటర్ లు కొనసాగుతాయన్నారు. తక్కువ ధరలకు విక్రయించడానికి ముందుకొచ్చిన డాల్, రైస్ మిల్లులు, ట్రేడర్స్ యూనియన్ లను ఆయన అభినందించారు. తక్కువ ధరలకే బియ్యం ఇస్తున్నామంటూ రైతులకు ధరలు తగ్గించి మిల్లర్లు ధాన్యాన్ని కొనుగోలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. రైతులు అలాంటి మాటలు నమ్మవద్దన్నారు. రైతులు పండించిన పంటలకు మంచి ధరలు ఉన్నాయని, ఎలాంటి ఇబ్బందులు పడవద్దని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా అక్రమ నిల్వలు ఉంచడం, కృత్రిమ కొరత సృష్టించడం వంటివి చేస్తే ఉక్కు పాదం మోపుతామన్నారు. మధ్యతరగతి ప్రజలకు ప్రయోజనం కల్పించేలా తక్కువ ధరలకే నిత్యవసర సరుకులు అందిస్తున్నామని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ కౌంటర్ లు ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు. అధిక ధరలను నియంత్రించడానికే ప్రభుత్వం బృహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. నిత్యావసర సరుకులలో ప్రధానమైన బియ్యం, కందిపప్పు ధరలను 10 నుంచి 14% తగ్గించి ప్రభుత్వం విక్రయిస్తుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూర్చే, కౌంటర్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇదే క్రమంలో రైతులకు ఎలాంటి నష్టం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి విలియమ్స్, బాపట్ల ఆర్డిఓ జి రవీందర్, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బి రత్నగుప్తా, కార్యదర్శి ఎన్ శ్రీనివాసరావు తాలూకా అధ్యక్షులు కె శివరామ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## పేద వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం -వూసా రాజేష్



**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 11:**

నిత్యావసర సరుకుల ధరలు సామాన్యులకు, పేద వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంచటమే ప్రభుత్వ లక్ష్యం అని వేమూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త వూసా రాజేష్ అన్నారు. గురువారం వేమూరులో రైస్ మిల్లర్ అసోసియేషన్ నందు ఏర్పాటుచేసిన ప్రత్యేక కౌంటర్ లో తక్కువ ధరకు బియ్యం,కందిపప్పు విక్రయించే కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు పంపిణీచేసారు. ఈ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త ఊసా రాజేష్ మరియు జొన్నలగడ్డ విజయబాబు(బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి)పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటి పేదలు ఇబ్బందులు పడినా పట్టించుకునే నాథుడే లేకపోయారని గుర్తుచేశారు. ఆ ఇబ్బందులను తొలగించుకునేందుకే చరిత్రలో లేని విధంగా కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించారని తెలిపారు. వారి ఆశలకు అనుగుణంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అందులో భాగంగానే నిత్యావసర సరుకులైన బియ్యం,కందిపప్పు తక్కువ ధరలకు అందించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. అందరికీ అందుబాటులో ఉండేలా నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం కందిపప్పు కిలో బయట మార్కెట్లో రూ 181 లు ఉండగ రూ 160 లకే అందేలాగ,అలానే రూ 52-40 లు ఉండే బియ్యం రూ48 లకు,రూ 55-85 లు ఉండే స్టీమ్డ్ బియ్యాన్ని రూ49 లకే అందించాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ధరలు తగ్గించి పేదల పక్షాన నిలబడే ప్రభుత్వంగా చాటుకుంటామని వూసా రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు కనకదుర్గ, పౌరసరఫరాల శాఖ అధికారులు రమేష్, వేమూరు తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రకాశం జిల్లా ఛైర్మెన్‌గా గాడి మహేంద్ర నియామకం

### - నియామక పత్రం అందచేసిన జాతీయ ఛైర్మన్ డా.కొప్పుల విజయ్ కుమార్



**పెన్ పవర్ పామూరు జూలై 11**

సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రకాశం జిల్లా చైర్మన్ గా పామూరు కు చెందిన గాడి మహేంద్ర ను నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ అధికారికంగా నియమించారు. గురువారం అబిడ్స్ లోని హోటల్ రీగల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో జాతీయ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మానవ హక్కుల పరిర్షణకు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వానికి, పాలక వర్గానికి, పోలీసులకు తాము సహకారంగా ఉంటామని తెలిపారు. రాజ్యాంగము కల్పించిన హక్కులకు ఎవరైనా భంగం కలిగిస్తే జాతీయ మానవ హక్కుల కమిషన్ లో కేసు ఫైల్ చేసి నిజమైన భాదితులకు అండగా ఉంటామని పేర్కొన్నారు. జిల్లా చైర్మన్ గా మహేంద్ర బాధ్యత గా పని చేసి, భాదితులకు, ప్రజలకు న్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మహేంద్ర మాట్లాడుతూ తన నియామకానికి సహకారం అందించిన నేషనల్ జనరల్ సెక్రెటరీ మామిడాల మనోహర్ కి, సౌత్ ఇండియా చైర్మన్ హన్మ గౌడ్ కి, తెలంగాణా రాష్ట్ర చైర్మన్ నోముల సంపత్ గౌడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైర్మన్ బాలాజీ గారికి ధన్యవాదములు తెలిపారు . నాకు అప్పగించిన భాధ్యతలను బాధ్యతగా నిర్వహిస్తానని, భారత రాజ్యాంగానికి, చట్టానికి కట్టుబడి పని చేస్తానని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం ఛైర్పర్సన్ పి. రాజేశ్వరి, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ నవీన్ కుమార్, తెలంగాణా రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ బి. సుధాకర్, సిరిసిల్ల జిల్లా చైర్మన్ గాజుల వేణు కుమార్, నిజామాబాద్ జిల్లా ప్రెసిడెంట్ కొప్పు రాజేందర్, నిజామాబాద్ జిల్లా కార్యదర్శి సుర్బిర్యాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జనాభా నియంత్రణ అవగాహన







**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల జూలై 11**

జనాభా పెరుగుదలను అదుపు చేయటానికి ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు ప్రపంచ జనాభా దినోత్సవం స్థానిక ప్రాంతీయ వైద్యశాల వద్ద గురువారం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు అనంతరం కలెక్టర్ బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కొంత దూరం ర్యాలీలో పాల్గొన్నారు జనాభా పెరుగుదలలో భారతదేశ అగ్రభాగాన నిలిచిందని జిల్లా కలెక్టర్ అన్నారు మన దేశ జనాభా 138 కోట్లకు చేరడంతో అందుకు సరిపడా వనరులు దేశంలో పెరగలేదు అన్నారు యువశక్తి అత్యధికంగా ఉన్న దేశాల జాబితాలో భారత్ మొదటి స్థాయిలో నిలిచిందని జనాభా పెరిగినంతగా జలవనుర్లు భూమి ఆహార ధాన్యాలు ఇతర వనరులు పెరగలేదు అన్నారు జనాభా పెరుగుదలతో సహజ వనరులపై ఒత్తిడి పడుతుందన్నారు పరిశ్రమలు ఇతర అభివృద్ధి రంగాలు శ్రమశక్తిలోనూ మన దేశ యువత భాగస్వామ్యం అధికంగా ఉందన్నారు ఈ క్రమంలో ఉద్యోగాలు ఆహార ధాన్యాలు ప్రజలకు సమృద్ధిగా లేక ఆర్థిక సమస్యలు ఎక్కువవుతున్నాయని తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే ఒకరు ఇద్దరు పిల్లలతోనే సాధ్యమన్నారు జనాభా పెరుగుదల నియంత్రణకు ప్రజలంతా సామాజిక బాధ్యతగా వ్యవహరించి దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కలెక్టర్ తెలియజేశారు భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బాపట్ల శాసనసభ్యులు వేగేశననరేంద్ర వరం రాజు తెలిపారు పర్యావరణాన్ని నేల తల్లిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ప్రజలు జీవనం పిల్లలను కనడంలోనూ మార్పు రావాలని దానికి అనుగుణంగా ఒక్క బిడ్డ ముద్దు ఇద్దరు వద్దు అనే నినాదంతో ప్రజలు ముందుకు సాగాలని ఆర్థికంగా ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో మన భారతదేశం నిలబడాలని ప్రజల ప్రజల ఆలోచనలు మార్పు రావాలని అప్పుడే మన దేశ అభివృద్ధి సామాజిక బాధ్యత నెరవేరుతుందని ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ బీసీహెచ్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ శేషుబాబు ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో ఎంప్లాయిస్ యూనియన్ కార్మికుల ధర్నా



**పొదిలి, పెన్ పవర్ జూలై 11**

ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గురువారం నాడు పొదిలి ఆర్టీసీ డిపో పరిధిలో ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. బాజీ మాట్లాడుతూ పొదిలి ఆర్టీసీ డిపోలో డ్యూటీ చార్టులు వేయడంలో జాబ్ ఏం చేయవద్దని, కండక్టర్లు డ్రైవర్లకు లీవ్ పొజిషన్లు కల్పించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఎంప్లాయిస్ యూనియన్ సంఘం నాయకులు ఎస్.కె ఖాదర్ భాష మాట్లాడుతూ డిపోలోని ట్రాఫిక్ సూపరిండెంట్ ధనమ్మ ఒక యూనియన్ కు పక్షపాతిగా వ్యవహరిస్తున్నారని ఆక్షేపించారు రిలీవింగ్ మీద బాధ్యతలు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ సూపరింటెండెంట్ ధనం మను బదిలీ చేయాలని ఖాదర్ భాషా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పిఓబిలేషు తో పాటు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నసంతర్పణ







**గిద్దలూరు పెన్ పవర్ జులై 11**

గిద్దలూరు పట్టణానికి చెందిన సాగనబోయిన రాములు 9వ వర్ధంతి సందర్భంగా, వారి కుమారులు సాగనబోయిన రమేష్, చిన్న రోషయ్య కుటుంబ సభ్యులు పట్టణంలోని సాయిబాబా మందిరంలో భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోదరులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించిన అనంతరం భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారికీ రాములు కుటుంబ సభ్యులు పూలమాల శాలువా తో ఘణంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు పాలుగుళ్ళ ప్రతాప్ రెడ్డి, కాపు నాయకులు దుత్తా బాల ఈశ్వరయ్య, జేవి నారాయణ, పగడాల శ్రీనివాసులు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## నిరంతర విద్యుత్ సరఫరా లక్ష్యంగా పనిచేయాలి

**వేమూరు,(భట్టిప్రోలు) పెన్ పవర్ జూలై 11**

విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, హెచ్చుతగ్గులు లేని నిరంతర విద్యుత్ అందించేందుకు విద్యుత్ శాఖ సిబ్బంది నిరంతరం కృషి చేయాలని విద్యుత్ శాఖ ఈఈ. వివి చిరంజీవి తెలియజేశారు. గురువారం వేమూరులో తమ సిబ్బందితో కలిసి విద్యుత్ మీటర్లు, విద్యుత్తు లైన్ల తనిఖీలు నిర్వహించారు. అనంతరం శ్రీ లక్ష్మీ గణపతి కళ్యాణ మండపంలో విద్యుత్ శాఖ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈఈ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ శాఖ పని తీరుపై సమీక్షించడం జరిగిందని రాష్ట్ర ప్రజలకు నిరంతర విద్యుత్ అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ శాఖ పై పూర్తి అవగాహన కలిగి ఉన్నారని,ఆ మేరకు ప్రజలకు విద్యుత్ అందించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు. విద్యుత్ శాఖ సిబ్బంది మీ పరిధిలోని గ్రామాలలో విద్యుత్తు లైన్ లు ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకుంటూ అంతరాయం లేని విద్యుత్ అందించే విధంగా చొరవ చూపాలన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏ డి ఏ లు కే రాజశేఖర్,అశోక్ కుమార్,ఏ ఏలు, ఎల్ఐలు,లైన్ మెన్ లు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



### ట్రిబుల్ ఐటీకి

## ఇద్దరు విద్యార్థుల ఎంపిక





**పొదిలి, పెన్ పవర్ జూలై 11**

గురువారం నాడు ప్రకటించిన ట్రిబుల్ ఐటీ కి సంబంధించిన మెరిట్ జాబితాలో మరిపూడి మండలం లోని కాకర్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇరువురు విద్యార్థినులు ఎంపికయ్యారు ఆ పాఠశాలకు చెందిన రావూరి అర్చన కృష్ణాజిల్లా నూజివీడు ట్రిబుల్ ఐటీ కళాశాలకు, సిహెచ్ రమ్య ఒంగోలు ట్రిబుల్ ఐటీ కళాశాలకు ఎంపికయ్యారు ఎంతో ప్రతిష్టాత్మకమైన ట్రిబుల్ ఐటీ కి తమ పాఠశాలకు చెందిన ఇరువురు విద్యార్థినులు ఎంపిక కావడం తమకు గర్వకారణంగా ఉందని కాకర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషోర్ కుమార్ చెప్పారు ట్రిబుల్ ఐటీ కి ఎంపికైన ఇరువురు విద్యార్థినులు అర్చన, రమ్మ లను పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

### పల్నాడు జిల్లా కలెక్టర్

## పి. అరుణ్ బాబు అకస్మిక తనిఖీ...



**పెన్ పవర్ ప్రతినిధి జులై 11**

నరసరరావుపేట: రూరల్ మండల పరిధిలోని కేసనపల్లి మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి భోజనం రుచి చూసి తగు సూచనలు సలహాలు అందజేశారు. పాఠశాల ప్రాంగణంలో ఆర్వో ప్లాంట్ మరమ్మతుల గురైనందున పిల్లలకు బోరు వాటర్ తాగడానికి అందజేస్తున్న సందర్భంగా తక్షణమే ఆర్వో ప్లాంట్ మరమ్మతు చేయించాలని అదేవిధంగా మరమ్మతులు జరిగే లోపల మినరల్ వాటర్ పిల్లలకు అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## దేవాలయాలలో ఉన్నత విలువలు గల వారిని నియమించాలి

### -వేల్పూరి శ్రీనివాసరావు

**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 11**



రాష్ట్రంలోని గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో తిరుమల- తిరుపతి దేవాలయం తో పాటు ప్రముఖ దేవాలయాల కమిటీల లో దొంగలు, సీబీఐ, ఈడీ కేసుల్లో ముద్దాయిలు, దళారులు, నేరస్తులను ఎక్కువ సంఖ్యలో కమిటీలలో నియమించి దేవాలయ వ్యవస్థను కలుషితం చేశారని దక్షిణ భారత కాపు సంఘం ప్రధాన కార్యదర్శి తెలిపారు. గురువారం భట్టిప్రోలులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు ఇద్దరు మంచి వారిని నియమించాలని కోరారు. దేవాలయాల ప్రతిష్టను కాపాడాలని శ్రీనివాసరావు వ్రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు. హిందూ దేవాలయాల చట్టాలను కఠినంగా అమలుపరచి కోట్లాది మంది భక్తుల మనోభావాలు కాపాడాలని వేల్పూరి పేర్కొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఖాదర్ వళి స్వామి



గిద్దలూరు పెన్ పవర్ జూలై 11



మత సామరస్యానికి ప్రతీకగా హిందువులు ముస్లీమ్ లు కలసిమెలసి నిర్వహించే ఏకైక పండుగ మొహారం ఈమొహరమ్ వేడుకలను అనాదిగా నిర్వయించటం ఆనవాయితీగా వస్తున్న ఆచారం ఈసాంప్రదాయం నేటికి అట్లే కొనసాగుతుండటం మత సామరస్యానికి ప్రతీకగా నిలిచింది ఇస్లాం మత స్థాపకుడు మహమ్మద్ ప్రవక్త మానవాళికి ఇమామే వాసన్ ఇమామే ఖాసీం వశీయుల త్యాగానికి ప్రతీకగా ఈ మొహారం వేడుకలను హిందూ ముస్లీమ్ సోదరులు భక్తి శ్రద్ధ లతో నిర్వహిస్తారు ఈపీర్ల చావిళ్లు లో ముజావర్లు పూజారులు గా వ్యవహరిస్తూ హిందూ ముస్లీమ్ లు సమర్పించే పానకం చక్కెర మరమరాలు ఆయాదేవతాపీర్లకు చదివింపులు చేస్తారు ఈ మొహారం వేడుకలు ఒక్కో గ్రామం లో వారి అనుకూల సమయాల్లో నిర్వహిస్తుంటారు వీటినే సరిగేసులు అంటారు ఇందులో చిన్న సరిగేసు 'పెద్ద సరిగేసు లుగా నిర్వహిస్తారు ఈవేడుకల్లో దేవతా పేర్లను సర్వాంగసుందరంగా అలంకరిస్తారు ఈపీర్లను ఎత్తుకునే వారు శిరస్తానం చేసి భక్తి భావంతో ఎత్తుకుంటారు ఈవేడుకల సందర్భంగా గుండం త్రవ్వటామ్ అందులో పెద్ద పెద్ద కర్ర మొద్దులు వేసి కాలుస్తారు కాలుతున్నా గుండంలో పేర్లను అటు ఇటు తిరుగుతారు ఈదృశ్యం గగుర్పాటు కలిగిస్తుంది ఇది వేడుకల్లో చివరి అంకం గిద్దలూరులో రెండు పీర్ల చావిళ్లు ఉన్నాయి 'ఇందులో సర్కార్ చావిడి మరొకటి ఖాదర్ వళి స్వామిచావిడి ఇక్కడ ఖాదర్ వళి స్వామి ని అత్యంత భక్తి శ్రద్ధ లతో ఆరాధిస్తారు సర్కార్ చవిడిలో దస్తగిరి మహాభూబ్ సుభాని స్వామి ప్రతీతి ఈ స్వాములకు చదివిపులు జరుగుతాయి ప్రధానంగా ఖాదర్ వళి స్వామి కి ప్రత్యకత ఇక్కడచోటు చేసుకుంది మొహారం వేడుకల లోనే కాకుండా ఈస్వామికి ప్రత్యేకంగా ఉరుసు మహోత్సవాలు నిర్వహిస్తారు ప్రతి శుక్రవారంనాడు ఈ స్వామి ని వేలాదిమంది హిందూ 'ముస్లీమ్ భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించు కుంటారు మొహారం సందర్భంగా ఈ ఖాదర్ వళి స్వామి చావిడి వద్ద పెద్దఎత్తున చేరిన జన సమూహామ్ మధ్యలో ఊరేగుతూ భక్తులకు ఆశీస్సులు అందిస్తూ మొక్కులు స్వీకరిస్తుంటారు ఈసందర్భంగా స్వామిపై మరమరాలు ఘట్టాలు చల్లుతూ భక్తి ప్రపత్తులు చాటు కుంటారు మొహారం వేడుకలు మండలంలో ఎన్ బయనపల్లి 'ముండ్లపాడు తదితర ప్రాంతాల్లో వైభవంగా నిర్వహిస్తారు వేడుకల్లో చివరి రోజున అంటే పీర్లు నీళ్ల లో పదేరోజు అంటారు ఆ సమయంలో మత సామరస్యాన్ని చాటుతూ ప్రతీకగా నిలవడం ఇక్కడ అనాదిగావస్తున్న ఆచారం నేటికి ఆదే కోన సాగటం విశేషం.

## ఎమ్మెల్యే సహకారంతో రుద్రభూమికి మెరకలు






భట్టిప్రో పెన్ పవర్ జూలై 11

వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు సహకారంతో భట్టిప్రోలు లోని అద్దేపల్లి స్మశాన వాటికకు,తిరువీధుల వారి చెరువు నుంచి ఉచితంగా మట్టిని తరలించి మెరకలు వేయటం గురువారం ప్రారంభమైంది.అద్దేపల్లి రైతు సంఘం అధ్యక్షులు కుందేటి శివన్నారాయణ ఆధ్వర్యంలో,వేమూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లికార్జున రావు, మాజీ మండల అధ్యక్షులు యర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్ సెల్ కార్యదర్శి కనపర్తి సుందరావు,ఆర్ఎంపీ డాక్టర్ తిరువీధుల ఆంజనేయులు,తిరువీదుల వెంకటేశ్వరరావు (యూత్)గొరిపర్తి సుభాష్ చంద్రబోసు,కుందేటి రామకృష్ణ,శ్రీను,యడ్ల చిట్టిబాబు తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### గంటా పెద్ద కొండయ్య నివాళులర్పించిన దద్దాల, గంగసాని



పెన్ పవర్ పామూరు జూలై 11

మండలంలోని బోట్లగూడూరు పంచాయతీ పరిధిలోని అప్పందాపురం నందు గురువారం గంటా రమణయ్య తండ్రి గంటా పెద్ద కొండయ్య దశదిన కార్యక్రమములో పాల్గొన్న వైయస్సార్సీపి ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ , గంగసాని హుస్సేన్ రెడ్డి. అనంతరం పెద్ద కొండయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గంటా పెద్ద కొండయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బుజ్జి , గట్ల విజయభాస్కర్ రెడ్డి, జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, శ్రీరామ్ శీను, జొన్నలగడ్డ ప్రహ్లాద్ ,కాలేశా, దేగ మల్లికార్జున, వైయస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చీరాల ఎమ్మెల్యే కొండయ్యకు విశాఖపట్నంలో ఘన స్వాగతం

**భారీ ర్యాలీగా, పూల వర్షం కురిపిస్తూ, పురవీధుల్లో ఊరే గింపు**

చీరాల, జూలై 11,పెన్ పవర్

విశాఖపట్నం విమానాశ్రయం నందు, చీరాల నియోజవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య, టిడిపి యువ నేత గౌరీ అమర్నాథ్ లకి, ఆర్కే టౌన్ షిప్ గాజువాక, సిటీ బ్రాం చ్ మేనేజర్స్, సభ్యులు ఘన స్వాగతం పలికారు. విశాఖ ప ట్నం విమానాశ్రయం నుండి, ఆర్కే టౌన్ షిప్ సిటీ సెంటర్ బ్రాంచ్ వరకు, భారీ ర్యాలీగా, పూల వర్షం కురిపిస్తూ, నినా దాలు చేస్తూ, ప్రధాన వీధుల్లో ఊరేగింపుగా తీసుకుని వెళ్లా రు. చీరాల ఎమ్మెల్యేగా అఖండ మెజార్టీతో గెలిచిన తర్వాత, మొదటిసారి విశాఖపట్నం వెళ్లి న,ఎమ్మెల్యే కొండయ్యకు ఘనం గా స్వాగతం లభించడం పట్ల, చీరాల టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమం లో ఆర్కే టౌన్షిప్ సిటీ బ్రాంచ్, గాజువాక బ్రాంచ్ మేనేజర్స్, మార్కెటింగ్ స్టాఫ్, స్టాఫ్, శ్రే యోభిలాషులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బైక్ పై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

**స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్**



పెన్ పవర్ పామూరు జూలై 11

అమ్మ జన్మనిస్తే హెల్మెట్ పునర్జన్మ ఇస్తుందని హెల్మెట్ లేని ప్రయాణం యమలోకానికి సోపానమని రహదారి భద్రత మన జీవితాలకు రక్షణ అని స్వయంకృషి సేవ సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ అన్నారు. గురువారం విలేకరులతో డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ ప్రతిరోజు ద్విచక్ర వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు, హెల్మెట్ ప్రాముఖ్యత గురించి ప్రజలను అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ప్రమాద రహిత పామూరుగా నిలవాలని ఆయన అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహన డ్రైవర్లు డ్రైవింగ్ చేసేటప్పుడు చాలామంది నిర్లక్ష్యంగా సెల్ ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వలన ఘోరమైన ప్రమాదాలు జరుగుతున్నాయని, చాలావరకు రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదం వలన జరుగుతున్నాయని అన్నారు. డ్రైవింగ్ చేసే సమయంలో తమ కుటుంబాలను గుర్తించుకోవాలని బాధ్యతయుతంగా క్రమశిక్షణతో డ్రైవింగ్ చేయడం వలన రోడ్డు ప్రమాదాలు చాలావరకు నివారించవచ్చని ఆయన అన్నారు. ఎక్కువ రోడ్డు ప్రమాదాలలో తలకు తీవ్రమైన గాయలతో చాలామంది మరణిస్తున్నారని చెప్పారు. హెల్మెట్ ధరించడం వల్ల అటువంటి మరణాల నుంచి మనకు మనం కాపాడుకోగలమని అన్నారు. డ్రైవింగ్ వృత్తి చాలా బాధ్యతతో కూడుకున్నదని దయచేసి విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని తెలిపారు.

## గ్రామాలలో మొదలైన పీర్ల పండుగ సందడి

**గ్రామ గ్రామాన పీర్ల చావిడిలలో ప్రతిష్టించిన పీర్లు**

**ముజావర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు**

**తప్పెట్ల మోతలు,చిన్నారుల కేరింతలతో సందడిగా మారిన గ్రామాలు**

**కులమతాలకు అతీతంగా జరుపుకునే ఏకైక పండుగ మొహరం పండుగ**



కొమరోలు పెన్ పవర్ జూలై 11



మొహరం నెల ప్రారంభం కావడంతో గ్రామాలలో మొహరం సందడి నెలకొన్నది. ఆ సందర్భంగా ఆయా గ్రామాలలో గల పీర్ల చావిడులలో పేర్లను ప్రతిష్టించారు. ముజావర్ల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి. తప్పెట్ల మోతలు, చిన్నారుల కేరింతలతో, గ్రామాలు సందడిగా మారాయి. కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి ఐకమత్యంగా ఘనంగా జరుపుకునే పండుగలలో మొహరం ఒకటి. వారం రోజులపాటు జరిగే మొహరం పండుగ వేడుకలను తిలకించేందుకు దూర ప్రాంతాలలో ఉన్న బంధుమిత్రులు స్వగ్రామాలకు చేరుకునేందుకు ఏర్పాటు చేసుకుంటున్నారు. పీర్లను పీర్ల చావిడిలలో ప్రతిష్టించిన ముజావర్లు చావిడిలకు ఎదురుగా ఉన్న గుండాలను తవ్వించి అగ్ని గుండాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. కాగా శుక్రవారం చిన్న సరిగేసు, శనివారం పగలు సరిగేసు, ఆదివారం పెద్ద సరిగేసు నిర్వహించి సోమవారం పీర్లను స్నానానికి తరలించే షహదత్ పండుగను నిర్వహించేందుకు ముజావర్లు ఏర్పాట్లు చేస్తున్నారు. పీర్లను ప్రతిష్టించడంతోపాటు గుండాలను త్రవ్వడంతో చిన్నారులు ఎక్కువ సమయాన్ని వద్ద ఆనందంగా గడుపుతున్నారు .

## సీజన్ వ్యాధుల పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలి

**మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ సమయ**

గిద్దలూరు పెన్ పవర్ జులై 11



గిద్దలూరు మండలం ముండ్ల పాడు లోని ఎస్సి బాలుర వసతి గృహంలో సంజీరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంమెడికల్ ఆఫీసర్ వైద్యాధికారిని డాక్టర్ . షేక్.సుమయ సీజనల్ వ్యాధుల పట్ల మరియు అతిసార వ్యాధి, దోమల ద్వారా వచ్చు డెంగ్యూ, మలేరియా వ్యాధుల పట్ల బాలుర వసతి గృహంలో గల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఆఫీసర్ డాక్టర్ షేక్. సుమయ మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుతం సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకుంటూ పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. మనం శుభ్రంగా ఉంటూ పరిసరాలను కుడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు ఎలాంటి వ్యాధి లక్షణాలకు గురి అయిన వెంటనే వైద్యం చేయించుకోవాలని ముఖ్యంగా దోమలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు ప్రస్తుతం ముఖ్యంగా అతిసారా వ్యాధి పట్ల కూడా జాగ్రత్తగా ఉండాలని శుభ్రమైన సురక్షితమైన నీటిని తాగాలన్నారు వ్యాధుల నివారణకు జాగ్రత్తలు పరిశుభ్రత ఏకైక మార్గమని అన్నారు. కాబట్టి విద్యార్థులు పరిశుభ్రంగా ఉంటూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన ఓ .ఆర్.ఎస్ ' జింక్, విటమిన్ సంబంధించిన మాత్రలు ఇతర వ్యాధులకు సంబందించిన మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అనంతరం వసతి గృహంలోని విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సిబ్బంది వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్.డబ్ల్యు.ఓ బి అంజిరెడ్డి, ఆరోగ్య కేంద్రం సి. హెచ్ .ఓ బాలయ్య, మెయిన్ హెల్త్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు ఉమెన్ హెల్త్ అసిస్టెంట్ రాణమ్మ ,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సౌర్యానికి పాల్పడితే చర్యలు తప్పవు

**విద్యుత్ విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు**



పొదిలి, పెన్ పవర్ జూలై 11

విద్యుత్ సౌర్యానికి ఎవరు పాల్పడి నా, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యుత్ శాఖ విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కట్టా వెంకటేశ్వర్లు హెచ్చరించారు గురువారం నాడు మరిపూడి మండలం లోని పలు గ్రామాల్లో విజిలెన్స్ శాఖ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు ఈ సందర్భంగా విజిలెన్స్ ఎగ్జిబిట్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అక్రమ మార్గంలో విద్యుత్ వాడకం చేస్తూ పట్టుబడితే అపరాధ రుసుం విధిస్తామని, అదేవిధంగా రెండోసారి పట్టుబడితే అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తామని ఆయన హెచ్చరించారు ఎక్కడైనా ఎవరైనా విద్యుత్ సౌర్యానికి పాల్పడుతుంటే అటువంటి సమాచారం తమకు అందించాలని ఆయన కోరారు సమాచారం అందించే వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని విజిలెన్స్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు చెప్పారు విద్యుత్ సౌర్యం చట్టరీత్యా నేరం అన్నారు ప్రజలు ఎవరు కూడా విద్యుత్ చౌర్యానికి పాల్పడకుండా విద్యుత్ శాఖకు సహకరించాలని విజిలెన్స్ అధికారి వెంకటేశ్వర్లు కోరారు తమ దాడుల్లో పట్టుబడ్డ 18 మంది అదనపు లోడు వాడుతున్న వారిపై 1,49,000 అపరాధ రుసుం విధించడం జరిగిందన్నారు అలాగే అనుమతులేని క్యాటగిరి ద్వారా విద్యుత్ వినియోగిస్తున్న నలుగురికి ఒక్కొక్కరికి 6000 రూపాయల చొప్పున అపరాధ రుసుం వసూలు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తోపాటు పొదిలి దర్శి చీమకుర్తి విద్యుత్ శాఖ అధికారులు, విద్యుత్ విజిలెన్స్ శాఖకు చెందిన పలువురు అధికారులు కూడా పాల్గొన్నారు.

## వరి సాగు విధానాలపై అవగాహన సదస్సు

**-రైతు సేవా కేంద్రంలో**





భట్టిప్రోలు పెన్ పవర్ జూలై 11

ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులందరూ సమిష్టిగా వరి సాగు విధి విధానాలపై చర్చించేందుకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు అద్దేపల్లి రైతు సంఘం సభ్యులు గురువారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం అద్దేపల్లి రైతు సేవా కేంద్రంలో జరిగే ఈ సదస్సుకు అద్దేపల్లి గ్రామ రెవెన్యూ భూములకు సంబంధించిన రైతులందరూ,కౌలు రైతులు ఈ సదస్సులో పాల్గొని,వారి వారి అభిప్రాయాలు, సూచనలు,సలహాలు తెలియపరచాలని వారు పేర్కొన్నారు.

## తిమ్మాపురం గ్రామంలో పీర్ల పండగ వేడుకలు

పెన్ పవర్ పెద్ద దోర్నాల జూలై 11

మత సామరస్యానికి చిహ్నంగా హిందూ ముస్లిం ప్రజలు అనాదిగా జరుపుకునే మొహరం పండగను ఈ నెలలో తేదీ 18 వరకు జరుపుకునే పీర్ల చావిడి ముజావర్లు తెలిపారు. ఇస్లాం మత వ్యవస్థాపకుడు మహమ్మద్ ప్రవక్త మానవాళ్ళకి ఇమామే.వానన్. ఇమామే ఖాశం. వంశీయుల త్యాగానిరీతికి ప్రతికగా పది రోజులపాటు మొహరం పండగ వేడుకలను హిందూ ముస్లిం భక్తిలు జరుపుకోవాలని దేశంలో అనాదిగా వస్తున్న ఆచారం. 14వ శతాబ్దం క్రితమే ప్రజాస్వామ్యం. మానవీయ హక్కు కోసం మహమ్మద్ ప్రవక్త స్థాపించిన ఇస్లాం వ్యవస్థ విస్తరణలో భాగంగా కర్బాల మైదాన యుద్ధ కథనరంగంలో జరిగిన చారిత్రాత్మకత పోరాటంలో అసువులు బాసిన తీరు , శత్రువులు పై వారు చూపిన మానవీయ విలువలకు నిలుపుటద్దంగా నిలిచి వారు చేసిన ప్రాణ త్యాగాలని ప్రతి సంవత్సరం స్మరించుకోవ డ పీర్ల పండగ ముఖ్య ఉద్దేశమని , మొహరం నెల ప్రారంభంతో ఇస్లాం నూతన సంవత్సరం క్యాలెండర్ ప్రారంభం అవుతుంది అమావాస్య ముగిసి నెల వంక దర్శన మాయ్యడం తో మొహరం పండగ వేడుకలు ప్రారంభమైతాయి అందులో భాగంగా పీర్ల గుండం కాల్చుట , పెద్ద సరగత్తు గ్రామోత్సవం. గురువారం రోజు పీర్లు స్నానంతో మొహరం వేడుకలు ముగిస్తాయి. ఈ సందర్భంగా మండలములోని పెద్ద దోర్నాల తో పాటు సలు గ్రామంలో ఉన్న పీర్ల చావిడీలకు రంగులు వేయించి రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగా సుందరంగా తీర్చిదిద్ది కార్యక్రమంలో ముజావర్లు నిమగ్నమైనారు.



# సమస్యలపై తక్షణమే స్పందించిన వార్డ్ కార్పొరేటర్ చందు





**గాజువాక: పెన్ పవర్, జూలై 11**

మహానటి శాఖ నగరపాలక సంస్థ 70 వార్డు కార్పోరేటర్ ఉరుకూటి చందు ఎల్ వి నగర్ స్ట్రీట్ నెంబర్ 1 లో జీవీఎంసీ వాటర్ సరఫరా లో అంతరాయం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకుని వెంటనే ఆ ప్రాంతానికి వెళ్లి జీవీఎంసీ అధికారులతో మాట్లాడి త్వరితగతిన పైప్ లైన్ పనులు పునరుద్ధరించాలని,అంత వరకు వాటర్ ట్యాంక్ ద్వారా ప్రజలకు తాగునీరు అందించాలని అధికారులకు సూచించారు.

# వి.ఎస్.ఎన్. బ్లడ్ సర్వీసెస్ సేవలు శ్లాఘనీయం



**నర్సీపట్నం, పెన్ పవర్ (జూలై 11) :**

వి ఎస్ ఎన్ బ్లడ్ సర్వీసెస్ సేవలు నర్సీపట్నంలో ప్రారంభించి నేటికీ ఏడాది పూర్తయింది. పట్టణానికి చెందిన వీరమాచినేని సందీప్ చౌదరి అనే యువకుడు రక్తం అవసరమైన వారికి సకాలంలో రక్తం అందించే లక్ష్యంతో వి ఎస్ ఎన్ బ్లడ్ సర్వీసెస్ ను ప్రారంభించాడు. రక్తం అవసరమైన వారు వాట్సాప్ గ్రూప్ లో ఒక్క మెసేజ్ పెడితే చాలు, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, ఏదో విధంగా వారికి అవసరమైన రక్తం ఏర్పాటు చేసే వి.ఎస్.ఎన్ బ్లడ్ సర్వీసెస్ బుధవారం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 23 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా బ్లడ్ సర్వీస్ నిర్వాహకులు సందీప్ మాట్లాడుతూ వి ఎస్ ఎన్ బ్లడ్ సర్వీస్ వాట్సాప్ గ్రూప్ ద్వారా ఇప్పటివరకు 56 మందికి అవసరమైన రక్తం అందించామన్నారు. రక్తదానం చేసిన వారి కుటుంబ సభ్యులకు గానీ, బంధువులకు గాని ఎప్పుడు అవసరం వచ్చినా సరే రక్తం అందిస్తామన్నారు. అంతేకాక జూలై 27 వరకు రక్తదానం చేసిన వారి పేరున జూలై 28 నేషనల్ ట్రీస్ డే సందర్భంగా నర్సీపట్నంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ప్రతి ఏడాది ఫిబ్రవరి 19 చత్రపతి శివాజీ జయంతి, జూలై 4 అల్లూరి జయంతి సందర్భంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఒక నిండు ప్రాణాన్ని కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నేలవేణి, డాక్టర్ అపర్ణ, బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జ్ సత్యనాథ్, ప్రసాద్, వెంకటేష్, రక్తదాతలు శ్రీను, శివకుమార్, అశోక్, నాని తదితరులు పాల్గొన్నారు.

# కడుతులలో దోమల మందు పిచికారి నిర్వహణ

**కడుతుల, బొండ్రుగూడ గ్రామాలల్లో చేపట్టిన మలేరియా మందు స్ప్రేయింగ్ కార్యక్రమాన్ని తనిఖీలు**

**-మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేశ్వరరావు.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 11**

ముంచంగిపుట్టు మండలం లబ్బూరు పిహెచ్ పరిధిలో గల కడుతుల, బొండ్రుగూడ గ్రామాలలో మలేరియా మందు పిచికారి కార్యక్రమాన్ని తనిఖీలు నిర్వహించినట్టు ముంచంగిపుట్టు మండల మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేశ్వరరావు విలేకరులకు తెలిపారు. గ్రామాలలో దోమల మందు పిచికారి ఏ విధంగా చేస్తున్నారు.. నిబంధనలు ఏ మేరకు పాటిస్తున్నారో తనిఖీ చేశామన్నారు. మలేరియా అధికారి నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం లబ్బూరు పీహెచ్ పరిధిలో 51 గ్రామాలకు గాను ఇప్పటివరకు 16 గ్రామాలు పూర్తి అయిందని, మిగిలిన గ్రామాలు ఆగస్టు 15 లోపు పూర్తి చేస్తామన్నారు. సంవత్సరానికి రెండు విడతలో మలేరియా మందు స్ప్రేయింగ్ కార్యక్రమాన్ని చేపట్టడంజరుగుతుం దన్నారు. ముంచంగిపుట్టు మండల పరిధిలో గల కిలగాడ, లబ్బురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రలా పరిధిలో ఇప్పటికే చాలా గ్రామాలలో మలేరియా పిచికారి చేశామని, మిగిలిన గ్రామాలను కూడ ఆగస్టు 15 లోపు పిచికారి పూర్తి చేస్తామన్నారు.

# ధరలు తగ్గించి పేదలకు ఊరటనివ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

## చిలకలూరిపేట రైతుబజారులో రాయితీపై కందిపప్పు, బియ్యం : ప్రత్తిపాటి

## రాయితీపై కందిపప్పు, బియ్యం పంపిణీ చేసిన ప్రత్తిపాటి, కలెక్టర్ అరుణ్‌బాబు







**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జులై 11**

రాష్ట్రంలో అయిదేళ్ల వైకాపా పాలనలో అడ్డుఅదుపు లేకుండా పెరిగిపోయిన ధరలు తగ్గించి పేద ప్రజలకు సాధ్యమైనంత ఊరట కలిగించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఆ మేరకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నెలలో నిలబెట్టుకుని ప్రజాప్రభుత్వం అని నిరూపించుకుంటున్నామన్నారు. గురువారం చిలకలూరిపేట రైతుబజారులో రాయితీపై కంది పప్పు, బియ్యం విక్రయాలను కలెక్టర్ అరుణ్‌బాబుతో కలసి ప్రారంభించారు ప్రత్తిపాటి పుల్లారావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యావసరాల ధరలపై ఎన్నికల్లో చంద్రబాబు చెప్పిన మాట మేరకే భాగంగా బహిరంగ మార్కెట్‌లో రూ.180 ఉన్న కందిపప్పును రూ.160కి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో మరిన్ని వస్తువుల విషయంలోనూ ఈ ఊరట కలిగిస్తామన్నారు. ప్రజలందరికీ కావాల్సిన నిత్యావసరాల ధరలను దశలవారీగా తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. అందులో భాగంగానే రైతుబజార్లలో కందిపప్పు, బియ్యం విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతో పాటు ధరల నియంత్రణ కోసం మిల్లర్లు, వ్యాపారులతో సమావేశాన్నీ ఏర్పాటు చేశామన్నారు ప్రత్తిపాటి. తొలిదశలో కందిపప్పుపై కిలోకి రూ.21 తగ్గించామని, నాణ్యమైన స్టీమ్డ్ రైస్(బీపీటీ, సోనా మసూరి) కిలో రూ.49, ముడిబియ్యం కిలో రూ.48 చొప్పున ప్రత్యేక కౌంటర్ ద్వారా విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఒకరికి 5కిలోల బియ్యం, కిలో కందిపప్పు ఇస్తారని, ప్రజలంతా ఈ సౌకర్యం ఉపయోగించుకోవాలని కోరారు. ప్రతిపేదకు మూడు పూటలా కడుపునిండా అన్నం పెట్టాలన్నది సీఎం సంకల్పం అని, అందులో భాగంగానే కూటమి ప్రభుత్వం వచ్చిన నెలలోనే 10రకాల సమస్యలు పరిష్కరించడం తో పాటు పలు హామీలను అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదని కొనియాడారు ప్రత్తిపాటి. కందిపప్పు, బియ్యంపైన నిర్ణయించిన ధరలకే విక్రయించాలని లేదంటే చర్యలు తప్పవనీ హెచ్చరించారు. అనంతరం మాట్లాడిన కలెక్టర్ అరుణ్‌బాబు మార్కెట్ ధర కంటే తక్కువకే కందిపప్పు, బియ్యం పంపిణీ చేస్తున్నామని... ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ధరల నియంత్రణ కోసం ఎంపిక చేసిన రైతు బజార్లలో కందిపప్పు, బియ్యం విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేశామ ని తెలిపారు. మాల్స్ తో పాటు లేఅవుట్లలోనూ ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే విక్రయించాలని అన్నారు. బయట మార్కెట్ తో పోల్చుకుంటే మంచి నాణ్యమైన కందిపప్పు, బియ్యాన్ని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. కందిపప్పు, బియ్యం ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడతామని చెప్పారు.

# ఎరువుల దుకాణాలపై స్టేట్ ఇన్ స్పెక్షన్ టీం, విజిలెన్స్ అధికారుల దాడి

## 2.63 లక్షల ఎరువులు సీజ్ -రూల్స్ పాటించకుంటే చట్టరీత్య చర్యలు



**గుడ్లూరు, పెన్ పవర్, జులై 11**

మండల కేంద్రమైన గుడ్లూరులో పలు ఎరువులు దుకాణాలపై స్టేట్ ఇన్ స్పెక్షన్ టీం మరియు విజిలెన్స్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనికీలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఎరువుల దుకాణాలపై అధికారులు దాడులు నిర్వహించగా గుడ్లూరులో ఉన్న శ్రీ సుబ్రమన్నేశ్వర ఫర్టిలైజర్స్ నందు సరియైన అనుమతులు, క్వాలిటీ లేని రూ.2,63,500/- విలువ కలిగిన వివిధ కంపెనీల ఎరువులు స్టాక్ ఉన్నట్టు గుర్తించారు. వీటి వరకు సేల్స్ ను స్టేట్ మరియు విజిలెన్స్ అధికారుల సూచన మేరకు నిలుపుదల చేయడం జరిగినదని మండల వ్యవసాయ అధికారి బీ.రవి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సరియైన అనుమతులు లేని ఎరువులను విక్రయించినట్లయితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రైతులు ఎరువులను విక్రయించినప్పుడు వారికి రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని, దుకాణంలో ఉన్న బోర్డుపై ఎరువుల స్టాక్ తో పాటు వాటి ధరలను కూడా స్పష్టంగా అర్థమయ్యేలా సూచించాలన్నారు. రూల్స్ కి వ్యతిరేకంగా నడుచుకొన్నవారిపై చట్టరీత్య చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఏఓ ఆఫీస్ ఏడిఏ ఏ.నసోజి, కనిగిరి ఏడిఏ ఈ.వి రమణ, విజిలెన్స్ సిఐ వి.సుధాకర్ రెడ్డి, కందుకూరు ఏడిఏ అనసూయ, గుడ్లూరు ఎంఏఓ రవికుమార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# ఒంగోలులో ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమం..

## ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఏ.తమిమ్ అన్సారియా..



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,11**

ప్రపంచ జనాభా దినోత్సావము సందర్భముగా ప్రకాశం భవన్ వద్ద ఏర్పాటు చేసిన ర్యాలీను గురువారం కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ జండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భముగా కలెక్టర్ ఏ తమిమ్ ఆన్సరియా మాట్లాడుతూ ఈ సంవత్సరము ప్రపంచ జనాభా దినోత్సావము సందర్భముగా ప్రభుత్వం నిర్ణయించిన నినాదము అభివృద్ధి చెందిన భారతదేశానికి కొత్త గుర్తింపు కుటుంబ ప్రణలిక అనేది ప్రతి దంపతులకు గర్వకారణం అని అన్నారు.ఈ నినాదము ప్రకారం తల్లి మరియు బిడ్డ శ్రేయస్సు కోసం సరైన సమయములో గర్భధారణ మరియు బిడ్డకు బిడ్డకు మధ్య అంతరం ప్రకారము జిల్లలో ప్రపంచ దినోత్సవ ర్యాలీని నిర్వహించారు.ప్రజలు అందరు అధిక జనాభా వలన కలుగు అనర్థములను తెలుసుకొని కుటుంబ ప్రణాలికను సిద్ధం చేసుకొనవలని, బాలికలను చదవనిద్దాం- బాల్య వివాహాలను అరికట్టాడం మరియు లేత వయసులో వివాహములు జరగడం వలన కాన్పు కష్టం కావడం మరియు మాతృ మరణాలు శిశు మరణాలు సంభవించునని,అందు వలన మొదటి బిడ్డ బడికి రెండవ బిడ్డ వాడికి అనే నినాదంతో కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతి అనగా గర్భ నిరోధక మాత్రలు మింగడం, అత్యావసర గర్భనిరోధిక మాత్రలు మిగడం, ఐ.యు.సి.డి మరియు కాండమ్ లను ఉపయోగించడం ద్వారా తల్లి బిడ్డ మరియు కుటుంబము ఆరోగ్యముగా ఉంటారని తెలిపారు.ఈ సందర్భముగా ప్రజలకు కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతులపై ప్రజలకు సరైన అవగాహన కల్పించాలని కోరారు.అధిక జనాభా వలన కలుగు అనర్దాలు అనగా పేదరికం, ఆర్థికంగా మరియు సామజిక పరంగా వెనుక పడడం, నిరుద్యోగుల సంఖ్య పెరగడం, జనాభాకు సరిపడా ఆహార ఉత్పత్తి చేయలేక పోవడం మొదలగు అనర్దాల పై ప్రజలకు అవగాహన కలిగించి చిన్న కుటుంబం చింతలేని కుటుంబం అనే నినాదంతో అధిక జనాభాని అరికట్టాలని తెలిపారు.ఈ కార్యక్రములో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సురేష్ కుమార్,జిల్లా ప్రోగ్రాం అధికారులు మరియు లైన్ డిపార్ట్మెంట్ అధికారులు , మునిసిపల్ అధికారులు,స్టెప్ ఆర్గనేజేషన్,ప్రభుత్వ మరియు జె.ఎస్ నర్సింగ్ కళాశాల విద్యార్థినులు,ఆషా మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సీసీఆర్సీ కార్డులపై అవగాహన కార్యక్రమాలు.







**గుడ్లూరు, పెన్ పవర్, జూలై 11**

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలో ఉన్న 16 సచివాలయాల పరిధిలో సీసీఆర్సీ (పంట సాగుదారుని హక్కు ధ్రువీకరణ పత్రం) కార్డులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తలపెట్టి, గురువారం పొట్లూరు, చిమిడితిపాడు గ్రామాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి బీ.రవికుమార్ ఆధ్వర్యంలో పొట్లూరు, చిమిడితిపాడు గ్రామాల సచివాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో రవికుమార్ మాట్లాడుతూ సీసీఆర్సీ కార్డులను పంట సాగుదారులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఈ కార్డుల ఉపయోగంపై రైతులకు పూర్తి అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమాలు నేడు అనగా 12వ తేదీ చేవూరు రావూరు సచివాలయంలో, 15వ తేదీ సాలిపేట, మోచర్ల, 16వ తేదీ గుడ్లూరు-1, గుడ్లూరు-2, 18వ తేదీ అమ్మవారిపాలెం, చిన్నలాటిరిపి, 19వ తేదీ నాయుడుపాలెం, గుండ్లపాలెం, 20వ తేదీ బసిరెడ్డి పాలెం, పరకొండపాడు, 22వ తేదీ దారకానిపాడు, పూరేటిపల్లి సచివాలయాల పరిధిలో ఈ సీసీ కార్డులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతాయని, వీటిని ఆయా సచివాలయాల పరిధిలో ఉన్న గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రవికుమార్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఏ జి.వెంకట్రావు, పీ. స్వర్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అరకు విశాఖ ఘాట్ రోడ్డులో రక్షణ కరువు

**అరకులోయ పెన్ పవర్ 11**

ప్రముఖ పర్యటక కేంద్రం అరకు ఊటీ అందాల అరకులోయ ప్రాంతం ప్రఖ్యాత పేరుగాంచిన అందాల పర్యాటక ప్రాంతం అరకులోయ, అయితే నిత్యం విశాఖ నుండి అరకులోయకు పర్యటకులు పర్యటిస్తూ ఉంటారు విశాఖ నుండి అరకు రహదారిలో ఘాట్ రోడ్లో రహదారికిరువైపులా రక్షణ గోడ ప్రమాదకరంగా తయారైందని చెప్పవచ్చు, రహదారి మలుపుల దగ్గర రోడ్లు మరమ్మతుకు గురైందని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు, పర్యాటకులను నిత్యం ప్రయాణించే ఈ ఘాటు రోడ్డు రహదారి రక్షణకు కరువుగా మారిందని చెప్పవచ్చు, స్థానిక గిరిజన ప్రయాణికులతో పాటు పర్యటకులుతో రద్దీగా ఉండే ఘాట్ రోడ్డు రక్షణ గోడ మరమ్మతుకు గురై ప్రమాదకరంగా తయారయిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, అలాగే ప్రధాన ఎయిర్ పిన్ బ్యాండ్ లలో రహదారి మలుపులో రహదారులు మరమ్మతుకు గురై రక్షణ లేదని పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు, ఇదే మార్గంలో నిత్యం ప్రజాప్రతినిధులు అధికారులు ప్రయాణిస్తున్నారు, అయినప్పటికీ ప్రధాన రహదారి కష్టాలను ప్రమాదకర మలుపులను రక్షణ గోడలను గుర్తించటం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, రహదారి, రక్షణ కోడలు మరమ్మత్తుకై పట్టించుకోకపోవడం గమనాహరం,స్థానిక ప్రజలు ఎన్నిసార్లు అధికారులు వినయించుకొన్న పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు,ప్రాణం అరచేతిలో పెట్టుకుని పర్యాటకులు స్థానికులు ప్రయాణిస్తున్నారని సంగతి అధికారులు గమనించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు, ప్రయాణం మార్గం మధ్యలో జరగరాని ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరని ప్రయాణికులు బాధ వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా కొత్త ప్రభుత్వము అధికారులు స్పందించి వెంటనే రక్షా గోడలు మరమ్మతులు చేసి డివైడర్లు, రహదారి ఇరువైపుల తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని వాహనచోదకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రైతుబజార్‌లో సబ్సిడీపై కందిపప్పు, బియ్యం పంపిణీ

## కౌంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి - కార్యక్రమంలో పాల్గొన్న సబ్ కలెక్టర్ జి.విద్యాధరి











**కందుకూరు పెన్ పవర్, జూలై 11**

పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో కిలో కందిపప్పు 160 రూపాయలు, సోనామసూరి బియ్యం కిలో 49 రూపాయలు, పచ్చిబియ్యం కిలో 48 రూపాయలకు ఇస్తున్నాం. కందిపప్పుపై 21 రూపాయలు, సోనా మసూరి బియ్యం పై 6 రూపాయలు, పచ్చి బియ్యంపై 5.50 రూపాయలు సబ్సిడీని ప్రభుత్వం అందిస్తోంది. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.నిత్యావసర వస్తువుల ధరలు ప్రజలకు అందుబాటులో ఉండేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చర్యలు తీసుకుంటున్నారు. మాది ప్రజా ప్రభుత్వం. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే మేము పరిపాలన చేస్తున్నాం అని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. రైతులే తమ పంట ఉత్పత్తులను అమ్ముకోవాలన్న ఉద్దేశంతో, అప్పట్లో చంద్రబాబు నాయుడు రైతు బజార్లను ఏర్పాటు చేశారు. ఆయన ముందుచూపు వల్లే ఈరోజు చాలా వర్గాలు సంతోషంగా ఉన్నాయి. వైసిపి ప్రభుత్వంలో కొంతమందికే సంక్షేమ పథకాలు అందాయి. కానీ మా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంది అని అన్నారు. సబ్సిడీపై నిత్యవసర వస్తువులు ఎవరైనా పొందవచ్చు. ఒక్కొక్కరికి ఒక కిలో కందిపప్పు, 5 కిలోల బియ్యం అందజేయడం జరుగుతోంది. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాను అని సబ్ కలెక్టర్ విద్యాధరి పేర్కొన్నారు.

**అపరిశుభ్రత పట్ల ఎమ్మెల్యే ఆగ్రహం...:** రైతుబజార్ లో టాయిలెట్లు, పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటాన్ని ఎమ్మెల్యే గమనించారు. వ్యాపారులు, మహిళలు కూడా ఇదే విషయంపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్టేట్ ఆఫీసర్ పద్మనాభం పై ఎమ్మెల్యే నాగేశ్వరరావు సీరియస్ అయ్యారు. లోపల వాతావరణం ఇంత అధ్వాన్నంగా ఉన్నా ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. వెంటనే టాయిలెట్లతో పాటు పరిసరాలన్నీ శుభ్రంగా ఉంచేలా చూడాలని ఆదేశించారు. అంతకుముందు రైతు బజార్ కు విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి వ్యాపారులు, రైతులు ఘన స్వాగతం పలికి సత్కరించారు. కార్యక్రమంలో తహసిల్దార్ చంద్రారెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# సెయింట్ ఆన్స్ అధ్యాపకునికి జాతీయ స్థాయి ఆవార్డు



**చీరాల, జూలై 11,పెన్ పవర్**

చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసి అధ్యాపకుడు గర్నిపూడి దిలీప్ కుమార్ జాతీ య స్థాయి ఆవార్డు సాధించిన ట్లు, కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెం ట్ శ్రీమంతుల లక్ష్మణరావు లు సంయుక్తంగా తెలియజేశారు. ఆవిష్కార్ ఫౌండేషన్, షోలా పూర్ సంస్థ వారు, ఇటీవల ప్రకటించిన ఆవిష్కార్ ఎచీవర్స్ అవార్డు - 2024,నేషనల్ లెవల్ బెస్ట్ యంగ్ టీచర్ ఆఫ్ ది ఇయ ర్ అవార్డును, సెయింట్ ఆన్స్ కళాశాల అధ్యాపకుడు గర్ని పూడి దిలీప్ కుమార్ కు ప్రదా నం చేసినట్లు, కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ వి.వి. నాగేశ్వరరా వు తెలియజేశారు. ఫార్మసి ఎ డ్యుకేషన్, సైంటిఫిక్ రిసెర్చ్ పై కృషి చేసినందుకు, ఈ అవార్డు ను ప్రదానం చేసినట్లు తెలిపా రు. గర్నిపూడి దిలీప్ కుమార్ వ్రాసిన టెక్స్ట్బుక్ ఆఫ్ ఇండస్ట్రి యల్ ఫార్మసి-1పాఠ్యగ్రంథాన్ని, ప్రీతమ్ పబ్లికేషన్స్ ప్రైవేట్ లి మిటెడ్, మహారాష్ట్ర వారు ఇటీ వల ప్రచురించారన్నారు.ఈ సం దర్భంగా కళాశాలలో జరిగిన అభినందన సభలో, గర్నిపూడి దిలీప్ కుమార్ కు, ఆవిష్కార్ ఫౌండేషన్ వారి, నేషనల్ లెవల్ బెస్ట్ యంగ్ టీచర్ ఆఫ్ ది ఇయ ర్ -2024 అవార్డు ప్రదానం చేసి న సందర్భంగా, కళాశాల అడ్మి నిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్.వి.రమ ణమూర్తి, వివిధ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు అభినందన లు తెలియజేశారు.

# నిత్యావసర వస్తువులు అందజేసిన చీరాల రోటరీ ప్రతినిధులు



**వేటపాలెం, జూలై 11,పెన్ పవర్**

రోటరీ క్లబ్ ఆఫ్ చీరా ల ఆధ్వర్యంలో,నిరంతరం నిర్వ హిస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా,వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయతీ పరిధి లోని, నీలకంఠపురంలోని సత్రం మల్లేశ్వరరావు అనాథ వృద్ధాశ్ర మంలో, నూతన కమిటీ సభ్యు లు, బియ్యం, కూరగాయలు, నిత్యావసర వస్తువులను, ఆశ్ర మంవారికి అందజేశారు. కార్య క్రమంలో ప్రెసిడెంట్ చందలూరి బాల వెంకటేశ్వరరావు, సెక్రెటరీ నక్కల సురేష్ బాబు, కోశాధికా రి పోలుదాసు రామకృష్ణ, అసి స్టెంట్ గవర్నర్ దోగుపర్తి వెంకట సురేష్, సత్రం మల్లేశ్వరరావు, గుత్తి విశ్వేశ్వరరావు, మామి డాల శ్రీనివాసరావు, చుక్కా శ్రీనివాసరావు, టి.ఎల్ .ప్రతాప్, శంకరరెడ్డి, రోటరీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విత్తన, పురుగుమందుల

# షాపుల్లో ఆకస్మిక తనిఖీలు





**కందుకూరు పెన్ పవర్, జూలై 11**

పట్టణంలోని వివిధ ప్రైవేట్ విత్తన,ఎరువులు, పురుగు మందుల షాపుల్లో స్థానిక మండల వ్యవసాయాధికారి వి రాము సమక్షంలో విజిలెన్స్ అధికారి, వి సుధాకర్ రెడ్డి వ్యవసాయ శాఖ స్పెషల్ అధికారి మరియు కనిగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు ఇ.వి.రమణ తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా విత్తనాల రిజిస్టర్లు,బిల్లులు పరిశీలించారు. ప్రైవేటు షాపులో అన్నీ రిజిస్టర్లు , బిల్ బుక్ , స్టాక్ రిపోర్ట్ పరిశీలించారు. ధరల పట్టికలోని నిల్వ స్టాకు ,ధరలు రైతులకు అందుబాటులో ఉంచాలని తెలిపారు.అమ్మకపు ఫారం ఓ లేని ఎరువులను రూ. 3,00600 తాత్కాలికంగా అమ్మకుండా నిలుపుదల చేసారు.లైసెన్సు లేని ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అమ్మకూడదని,రైతులకు తప్పనిసరిగా అమ్మకపు రసీదు ఇవ్వాలని, విత్తన మొలక శాతం కట్టి, నాణ్యమైన విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని,వ్యవసాయశాఖ చట్టాన్ని అనుసరించి విక్రయ అమ్మకాలు జరగాలని లేనిచో చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడును అని తెలియజేసారు. ఈ తనిఖీలో కందుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు పి అనసూయ , నెల్లూరు జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయ లోని సహాయ వ్యవసాయ సంచాలకులు ఎరువుల విభాగం ఎ.నర్సోజి రావు,డీలర్లు పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక పై వైసీపీ దుష్ట ప్రచారం

## -టిడిపి నేత షాలెం రాజు



**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 11**

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇసుక విధానంపై వైసిపి దుష్ప్రచారం చేస్తుందని తెలుగుదేశం పార్టీ నేత, గ్రేస్ ఫౌండేషన్ అధినేత ఖైతేపల్లి షాలెంరాజు పేర్కొన్నారు,గత ప్రభుత్వంలో ఇసుకను ఇష్టానుసారంగా దూచేసి ఇతర రాష్ట్రాలకు అమ్ముకుని,మన రాష్ట్రంలో నిర్మాణ రంగాన్ని నిర్వీరి యం చేసి కూలీలకు పనులు లేకుండా చేసిన ఘనత వైసిపి ప్రభుత్వని దేనన్నారు. అటువంటిది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో నిర్మాణ రంగానికి ఉచితంగా ఇసుక అందించడంతోపాటు, కూలీలకు పనులు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటుంటే ఓర్చుకోలేని వైసిపి దుష్ప్రచారం చేయడం దారుణం అన్నారు. పేద వర్గాలకు అండగా నిలవాలన్నదే తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని అందుకోసం నిత్యవసర వస్తువుల ధరలను అదుపులో పెట్టేందుకు రైతు బజార్ల ద్వారా బియ్యం,కందిపప్పు తక్కువ ధరకు అందించే ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించింద న్నారు.రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మంచి చేసే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజారంజక పాలన అందిస్తుంటే,గత అరాచక ప్రభుత్వంతో పెట్రేగిపోయిన వైసీపీ నేతలు పేద వర్గాలకు మంచి జరిగే విధానాన్ని జీర్ణించుకోలేక అవ్వా కులు,చవ్వాకులు ప్రే లుతున్నారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినాటీ నుంచి రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి,ప్రజా సంక్షేమమే ధ్యేయం గా రాష్ట్రాన్ని ముందుకు నడిపించేందుకు అలుపెరగని పోరాటం చేస్తున్నాడని షాలెం రాజు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇసుక విధానాన్ని ప్రజలు హర్షిస్తున్నారని, కేవలం రవాణా చార్జీ మరియు ట్రక్కులో నింపుకునే ఛార్జి మాత్రమే చెల్లించి తక్కువ ఖర్చుతో ఇసుకను అందిస్తున్నారని గుర్తు చేశారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యక్తులు విమర్శలు మాని ప్రజలకు అందించే సంక్షేమ అభివృద్ధి విషయంలో సూచనలు,సలహాలు ఇస్తే ప్రజలు హర్షిస్తారు తప్ప విమర్శలకు పోతే మరింత గుణపాఠం చెప్తారని షాలెంరాజు హెచ్చరించారు.

## శ్రీ చైతన్యలో గ్రీన్ ఇండియా మిషన్‌ను

# ప్రారంభించిన ఇంటూరి





**కందుకూరు పెన్ పవర్, జూలై 11**

పట్టణంలోని కోటారెడ్డి నగర్ లోని శ్రీ చైతన్య హైస్కూలులో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా గ్రీన్ ఇండియా మిషన్ ను గురువారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మొక్కలు నాటి ప్రారంభించారు. నాసా ప్రోగ్రాం లో భాగంగా ప్రాజెక్ట్ నందు సెలెక్ట్ అయిన స్టూడెంట్స్ కు మెమొంటోలు అందచేశారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కష్టముతో కాకుండా ఇష్టముతో చదివి, విద్యాసంస్థకు, తల్లితండ్రులకు, టీచర్స్ కు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో ఆర్ ఐ అనిల్ కుమార్, కోఆర్డినేటర్ శ్రీనివాసులు, ప్రిన్సిపల్ బి. సురేష్, డీన్ జి.బ్రహ్మయ్య, ఏవో సురేష్ నాయుడు, సి బ్యాచ్ ఇంచార్జ్ శివయ్య టీచర్స్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఇంటూరిని కలిసిన డాక్టర్ అజ్మల్ హుస్సేన్




**కందుకూరు పెన్ పవర్, జూలై 11**

కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు ని ఆయన నివాసంలో కందుకూరు పట్టణ ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ అజ్మహల్ హుస్సేన్, కుమారుడు డాక్టర్ ఫజిలుల్ రహీం, మాజీ కౌన్సిలర్ హిదాయత్ అలీ, పట్టణ పెద్ద మసీదు (ప్రెసిడెంట్) ముతహర్, పట్టణ మైనార్టీ అధ్యక్షుడు సలాం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# నీటిని విడుదల చేయాలి

**పెన్ పవర్ జూలై 11**

నాగార్జునసాగర్ నుండి నీటిని విడుదల చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ విజయ్ కుమార్ కు వినతి పత్రాన్ని యర్రగొండపాలెం జనసేన పార్టీ ఇంచార్జి పాకనాటి గౌతమ్ రాజు గురువారం అందజేశారు ఈ సందర్భంగా పశ్చిమ ప్రకాశం లోని నాలుగు నియోజక వర్గాలు బాపట్ల జిల్లా లోని మూడు నియోజక వర్గాలకు త్రాగునీటి అవసరాలకు కావలసిన 5ల నాగార్జున సాగర్ నీటిని విడుదల చేయాలని ఒంగోలు సర్కిల్ ఇరిగేషన్ చీఫ్ఇంజనీర్ కె. రవి నీ గుంటూరు క్యాంప్ అఫీస్ లో యర్రగొండపాలెం నియోజక వర్గ జనసేన పార్టీ ఇంచార్జి డాక్టర్ పాకనాటి గౌతమ్ రాజ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ విజయ్ కుమార్ వినతి పత్రం అందజేశారు. అయన సానుకూలంగా స్పందించి త్వరలోనే నీటి సమస్యను ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి త్వరలో నీటిని విడుదల చేస్తామని తెలిపారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 46-130-1535, Plot No :51, Beside B.V. Subbaiah School, Pernamitta, Ongole -523225, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 46-130-1535, Plot No :51, Beside B.V. Subbaiah School, Pernamitta, Ongole, Andhrapradesh-523225, And Published at H.NO: 46-130-1535, Plot No :51, Beside B.V. Subbaiah School, Pernamitta, Ongole, Andhrapradesh-523225, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com